క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఇబ్రహీంపట్నం: ఆదిభట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంఆదని మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆదిభట్ల టౌన్ ఫీడర్ పరిధిలోని వాణిజ్య, ఇండస్ట్రీస్, గృహ వినియోగదారులకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాములు

ఇబ్రహీంపట్నం రూరల్: మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో ఉన్న కేఎంఆర్ ఫంక్షన్ హాల్ ఆదివారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గ రాములు వివరించారు. శనివారం ఆయన తులేకలాన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ హాజరవుతారని చెప్పారు మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

6న మండల సర్వసభ్య సమావేశం

మంచాల: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 6న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉ దయం 11గంటలకు ఎంపీపీ నర్మద అధ్యక్షత న నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధు లు, అధికారులు సకాలంలో హాజరవ్వాలని చెప్పారు.

రంజాన్ తోఫా సిద్ధం

ఇబ్రహీంపట్నం: రంజాన్ సందర్భంగా ప్రతీ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రంజాన్ తోఫా శనివారం ఇబ్రహీంపట్నం చేరుకున్నాయి. ఇక్కడ నుంచి నియోజవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు దుస్తులు చేరవేసిన తర్వాత ప్రజాప్రతినిధులు వాటిని పంపిణీ చేయనున్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



హోమం చేస్తున్న నాయకులు

ఆమనగల్లు: మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించే బొడ్రాయి వార్షికోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామంలోని శివాలయంలో సర్పంచ్ రజిత, శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో మహాయజ్ఞం నిర్వహించారు. అనంతరం బొడ్రాయికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం న్యాలపట్ల ఉమ, కృష్ణారెడ్డిల సహకారంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నారాయణ, ఉపసర్పంచ్ శేఖర్‌గౌడ్, వార్డు సభ్యులు గోవింద్, కొండయ్య, ఎంపీడీఓ ఫారుక్ హుస్సేన్, నాయకులు బాలు, విజయ్, నర్సింహగౌడ్, జంగారెడ్డి, రాజిరెడ్డి, యాదగిరిరెడ్డి, కొండల్‌రెడ్డి, ప్రవీణ్, నరేందర్, మల్లేశ్, వెంకటయ్య, ఈదమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆబా అధ్యక్షుడిగా కృష్ణనాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్(ఆబా) నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కృష్ణనాయక్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశ్, కోశాధికారిగా రవి, ఉపాధ్యక్షులుగా తిరుపతి, ప్రసాద్, గౌరవాధ్యక్షుడిగా వెంకటేశ్, సలహా దారులుగా అరవింద్, శ్రీనివాస్, పర్వతాలు, హీరాసింగ్, శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

జహంగీర్ కుటుంబానికి అండగా ఉంటాం

జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్

తలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జహంగీర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట్‌కు చెందిన జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మంచానికి పరిమితమయ్యారు. స్థానిక నాయకుడు రఘురాములు ద్వారా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యుడు ట్రస్టు నిధుల నుంచి ఆయనకు శస్త్ర చికిత్సలు చేయించి ఆరోగ్యానికి రక్షణ కలిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు శనివారం ట్రస్టు సభ్యులు వైద్య ఖర్చులకు రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మలాశ్రీశైలంగౌడ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గోపాల్ నాయక్, కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, ఉప సర్పంచ్ రవి, సురేందర్, వెంకటయ్య, రాములు, జంగయ్య, శంకర్, రవి, శ్రీశైలం గౌడ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. రాధాకృష్ణుల కల్యాణం



జీయర్‌స్వామికి స్వాగతం పలుకుతున్న ఆలయ నిర్వాహకులు



భక్తులకు అనుగ్రహ భాషనం చేస్తున్న జీయర్‌స్వామి

కడ్తాల్: మండల పరిధిలోని బాలాజీనగర్ ధనరాశి గుట్టపై వెలసిన రాధాకృష్ణ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం రాధాకృష్ణస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలకు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానాథ జీయర్‌స్వామి, మాజీ మంత్రి రవీందర్‌నాయక్, జాతీయ బంజార మిషన్ అధ్యక్షుడు కృష్ణనాయక్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానాథ జీయర్‌స్వామి భక్తులకు అనుగ్రహ భాషనం చేశారు. కల్యాణోత్సవం సందర్భంగా ఆమనగల్లు, చల్లంపల్లి భజన మండలి సభ్యులు ఆలపించిన భక్తిగీతాలతో ధనరాశి కొండ మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామవత్ బీచ్యానాయక్, సర్పంచ్ కమ్లీ బీచ్యానాయక్, డాక్టర్ రాంచందర్, నాయకులు పురుషోత్తం రెడ్డి, పాండునాయక్, ప్రకాశ్, సేవ్యా, ప్రవీణ్, లచ్యా, భోజ్యాబావోజీ, అర్చకులు కృష్ణమాచార్యులు తదితరులు ఉన్నారు.



విందులో పాల్గొన్న ముస్లింలు

జామై మసీదులో ఇఫ్తార్ విందు

పట్టణంలోని జామై మసీదులో శనివారం సాయంత్రం మోమిన్ ఎ మహ్మద్ టీం సభ్యుల ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయా మసీదులలో ప్రార్థనల అనంతరం ముస్లింలు పెద్ద ఎత్తున విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జహంగీర్, ఇస్మాయిల్, అలీం, అజీం, అఫ్సర్, అయూఫ్ తదితరులు పాల్గొన్నారు. – ఆమనగల్లు

పెంచిన టోల్ చార్జీలను తగ్గించాలి



టోల్‌ప్లాజా వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్

కడ్తాల్: కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్ చార్జీలను వెంటనే తగ్గించాలని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం టోల్‌ఛార్జీలను 5నుంచి 10 శాతానికి పెంచినందుకు నిరసనగా బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా వద్ద శనివారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం పెట్రోలు, డీజిల్ రేట్లతో పాటు టోల్ చార్జీలు పెంచుతూ రవాణారంగంపై పగబట్టినట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రవాణా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కుదేలు చేస్తోందన్నారు. ఆందోళన చేపట్టిన ప్రదేశానికి పోలీసులు చేరుకుని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వారిని సముదాయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, పార్టీ కడ్తాల్, తలకొండపల్లి మండలాల అధ్యక్షులు బీచ్యానాయక్, ప్రభాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, సర్పంచ్ పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్, శంకర్, రాములు, సేవాదళ్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు దశరథం, రామకృష్ణ, మల్లేశ్‌గౌడ్, అజీం, ఆరీఫ్, సత్యం, జవహర్, ఇమ్రాన్, భానుకిరన్, రాజేశ్, విజయ్, రవి, మహేశ్, రవీందర్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

అనిల్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

బీజేవైఎం కల్వకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ అనిల్



తలకొండపల్లి: పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఉప సర్పంచ్ అనిల్, తదితరులు

తలకొండపల్లి: కేశమల అనిల్‌ను తక్షణమే అరెస్టు చేయాలని బీజేవైఎం కల్వకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బీజేవైఎం నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్‌కు చెందిన కేశమల అనిల్, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారిలపై ఉద్దేశ్య పూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సంఘ విద్రోహ వ్యక్తులను అరెస్టు చేసి సమాజానికి మేలు చేయాలని ఫిర్యాలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మీడియా కన్వీనర్ రవి, ఉప సర్పంచ్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల డిమాండ్

కడ్తాల్: బీజేపీ నాయకులపై అనుచిత వాఖ్యలు చేసిన నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్‌కు చెందిన అనిల్ కుమార్‌ను తక్షణమే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దేశ ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, నాయకులు సాయిలాల్, భగీరథ్, సాయిలు, రాందాస్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కౌన్సిల్ సమావేశం రద్దు



కౌన్సిల్ సమావేశంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

ఇబ్రహీంపట్నం: కౌన్సిల్ సమావేశానికి సరిపడా కోరం లేకపోవడంతో మున్సిపల్ సమావేశం రద్దయింది. మున్సిపాలిటీ పాలకవర్గంలో చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్, మరో 22మంది కౌన్సిలర్లు ఉన్నాయి. శనివారం నిర్వహించిన సమావేశానికి చైర్‌పర్సన్, మరో ఇద్దరు కౌన్సిలర్లు సునీత, మమత మాత్రమే హాజరయ్యారు. మిగితా కౌన్సిర్లు గైర్హాజరయ్యారు. సరిపడా కౌన్సిల్ సభ్యులు లేకపోవడంతో సమావేశం రద్దయినట్లు కమిషనర్ యూసుఫ్ తలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

తలకొండపల్లి: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన నర్సింహకు రూ.60వేలు, నారాయణకు రూ.1.16లక్షల సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఎమ్మెల్సీ శనివారం తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకుడు రేణు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని విఠాయి పల్లి గ్రామంలో శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ కామినేని ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో డా.ఉప్పల అఖిల్ ఆధ్వర్యంలో 411 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ నాయక్, నాయకులు కిశోర్, రాజు, శివలింగం, నర్సింహ, జగదీశ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యం, జంగాచారి, రఘు, శ్రీనివాసులు, కృష్ణ, లోకేశ్, వెంకటేశ్, ఉప్పల వెంకటేశ్ మిత్ర మండలి సభ్యులు జగన్, శేఖర్, అంజద్, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు 950 మంది విద్యార్థులు

యాచారం: మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 950 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు హాజరవుతున్నారని ఎంఈఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని యాచారం, నందివనపర్తి జెడ్పీహెచ్‌ఎస్, గునుగల్ ఆదర్శ పాఠశాల, మండల కేంద్రంలోని జోవియల్, పుడమి ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో 950మంది విద్యార్థులు ఈ నెల 3నుంచి పరీక్షలు రాయనున్నట్లు ఆయన వివరించారు.

పరిసరాల పరిశుభ్రతే ప్రధానం



స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, మున్సిపల్ సిబ్బంది

మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ

తుర్కయంజాల్: ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ సూచించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని తుర్కయంజాల్, బ్రాహ్మణపల్లి, కమ్మగూడ, తొర్రూర్, ఇంజాపూర్, కోహెడ గ్రామాల్లోని ప్రధాన జంక్షన్ల వద్ద స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ర్యాలీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కళల నుంచి విలువలు గ్రహించాలి

వీఆర్‌వన్ ఫౌండేషన్



యక్షగానం ప్రదర్శిస్తున్న కళాకారులు

మంచాల: జానపద కళల నుంచి ఆధ్యాత్మికత, నైతిక విలువలు గ్రహించాలని వీఆర్‌వన్ ఫౌండేషన్ అధినేత కుకుడాల వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌కే. భిక్షపతి అన్నారు. మండల పరిధిలోని తిప్పాయిగూడలో లవకుశ జానపద యక్షగానం వీధినాటికను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి ప్రారంభమైన ఈ ప్రదర్శన శనివారం తెల్లవారుజామున ముగిసింది. ఈ సందర్భగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. జానపద కళలను కాపాడుకోవాలని సూచించారు. సమాజంలో విలువలను కాపాడేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. తిప్పాయిగూడ గ్రామంలో హరి హర ఆంజనేయ కళా నాట్యమండలి బృందం సభ్యులకు నెల రోజులు శిక్షణ ఇప్పించి లవకుశ యక్షగానం ప్రదర్శించామని చెప్పారు.

రేపు నిరసన ర్యాలీ

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ



మాట్లాడుతున్న నర్సింహ

యాచారం: నరేంద్రమోదీకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భయం పట్టుకుందని, అందుకే బీజేపీ ప్రభుత్వం రాహుల్‌గాంధీని ఇబ్బందులకు గురి చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడా నేతలకు, పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచి పెడుతోందని ఆరోపించారు. ఈ దోపిడిపై రాహుల్ గాంధీ ప్రశ్నించినందుకే బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసిందని మండిపడ్డారు. రాహుల్‌గాంధీని ఇబ్బందులు పెట్టే విధానానికి నిరసనగా సోమవారం యాచారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ ఉంటుందని మండల పరిధిలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్, సంగెం రవి, కుమార్, బాలరాజ్, గుండాలు, మల్లేశ్, జంగయ్య, గణేశ్, రాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు



ఉపాధ్యాయులతో విద్యార్థులు

పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి

తలకొండపల్లి: విద్యార్థులు ఒత్తిడిని వదిలేసి.. ప్రణాళికా ప్రకారం చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులుకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జెడ్పీ నిధులు



పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ఆమనగల్లు: గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు జెడ్పీ నిధులు మంజూరు చేయించినట్లు జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ తెలిపారు. శనివారం ఆమె మండల పరిధిలోని శెట్టిపల్లి నుంచి దొడ్ల పహాడ్ వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులను సర్పంచ్ గోదాదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు తెలసుకుని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సత్యం, నాయకులు వెంకటేశ్, రమేశ్, యాదయ్య, అర్జున్‌రావ్, మదారు, గణేశ్, పర్వతాలు, శ్రీను, వెంకటయ్య, భరత్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.


రూ.కోటితో సీసీ రోడ్ల నిర్మాణం

రూ.కోటి నిధులతో మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని 12వ వార్డు కౌన్సిలర్ సుందూరి ఝాన్సీ అన్నారు. శనివారం ఆమె మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్‌తో కలిసి ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు చెన్నకేశవులు, కృష్ణయాదవ్, నాయకులు శేఖర్, శ్రీశైలంయాదవ్, శ్రీకాంత్‌సింగ్, నర్సింహ, జానయ్య, యాదయ్య, మల్లయ్య, శ్రీనివాస్, బాలు, సురేశ్, హరినాథ్, గిరియాదవ్, శ్రీను, యాదగిరి, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా సమస్యల పరిష్కారం

మంచాల: గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ అనిరెడ్డి జగన్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో రూ.6లక్షల ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మరిన్ని నిధులు సమకూర్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. అభివృద్ధి పనులు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బి.పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ డి.జ్ఞానేశ్వర్, ఎంపీటీసీ సభ్యుడు ఎ.నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఆర్.బాలరాజ్, జి. రాకేశ్ కుమార్, సీహెచ్.మాధవి, డి.జయమ్మ, గ్రామ కో ఆప్షన్ సభ్యుడు ఎ.బాలరాజు, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జామ్ కిట్స్ పంపిణీ



పరీక్షల కిట్లను అందజేస్తున్న లియోక్లబ్ ఆఫ్ ఆమనగల్లు సభ్యులు

కడ్తాల్: విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం ఉన్నతంగా చదవాలని, తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలని, లియోక్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు క్యామ రాజేశ్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థినులకు లియోక్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు భానుకిరణ్, సభ్యులు షాబుద్దీన్, శ్రీను, ధర్మేంధర్, పాఠశాల ఎస్‌ఓ అనిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఖైరున్నిసా బేగం సేవలు చిరస్మరణీయం



ఖైరున్నిసాబేగం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్

కడ్తాల్: మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత వార్డు సభ్యురాలు ఖైరున్నిసా బేగం సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్ అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో ఖైరున్నిసా బేగం సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. రెండు పర్యాయాలు వార్డు సభ్యురాలిగా ఆమె గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ ఎల్ఎన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, భిక్షపతి, మహేశ్, గణేశ్, దీపికారెడ్డి, నాయకులు యాదగిరిరెడ్డి, రామచంద్రయ్య, అశోక్, వెంకటయ్యగౌడ్, వెంకటయ్య, శ్రీను, వెంకటేశ్, గ్రామస్తులు జహంగీర్ అలీ, లాయక్ అలీ, పంచాయతీ కార్యదర్శి జగన్ తదితరులున్నారు.